సాక్షి 24/7
తూర్పుగోదావరి
బుధవారం 6-6-2018
EAST GODAVARI
గరిష్టం 35.0° / కనిష్టం 26.1°




జేఎన్‌టీయూకేలో మొక్కలు నాటుతున్న ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు

## జేఎన్‌టీయూకే వీసీ రామకృష్ణారావు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అతిథులకు మొక్కలతో స్వాగతం పలకాలని, అప్పుడే ప్రతి ఒక్కరూ పర్యావరణంపై ఆలోచనతో పాటు మొక్కలు పెంచాలనే ఆసక్తి కలుగుతుందని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు పేర్కొన్నారు. ధరిత్రి రక్షిత సమితి, ఏపీ పొల్యూషన్ బోర్డు సంయుక్తంగా జేఎన్‌టీయూకేలో మంగళవారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజానికి కృషి చేసి, ప్లాస్టిక్ మహమ్మారి నుంచి భూ మండలాన్ని సంరక్షించుకోవాలన్నారు. ముందుగా ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో రాజాట్యాంక్ ఆవరణ నుంచి ర్యాలీగా వెళ్లి జేఎన్‌టీయూకేలో పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఈఈఈ విభాగం డివైడర్‌లో మొక్కలు నాటారు. జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం, నరసారావుపేట కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, పెట్రోలియం కోర్సు డైరక్టర్ ఏవీ రావు, బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రసాద్, సీమకుర్తి మురళీకృష్ణకాలుష్య నియంత్రణ మండలి అధికారులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.